

11

## జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలకు పకడ్బందీ చర్యలు

- వినియోగించే వారిపై కఠిన చర్యలు..
- సాగు చేస్తే ప్రభుత్వ పథకాలు రద్దు
- కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

గురువారం | 19 జూన్ 2025 | 11 పేజీలు






- పేద ప్రజల కల నెవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం..
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు..
- ఖానాపూర్ అభివృద్ధికి ప్రత్యే కృషి
- పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా పంట రుణాలు సకాలంలో మంజూరు చేయాలి
- ఖానాపూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు జిల్లాకే గర్వకారణం
- ఖానాపూర్ నియోజకవర్గ శాసన వెడ్మ బొజ్జు పటేల్

11







# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

ప్రభాత సమాచారం, ఉట్నూర్ / ఖానాపూర్

పేదోడి సొంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేదవాడికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖానాపూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కోట్ల రూపాయలను మంజూరు చేసి, ప్రతి వార్డులో నీటి సదుపాయం, రోడ్డు, డ్రైనేజీలను నిర్మించామన్నారు. అదే విధంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఖానాపూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేశారన్నారు. ఇది ఉమ్మడి జిల్లాకే గర్వకారణమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరతీసుకుంటుంద న్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలను నాయకులు, కార్యర్తలు తిప్పి కొట్టాలన్నారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

## మహిళల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన సదరు యువతి తండ్రి
- ఏడుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసిన పోలీసులు
- పరారీలో ముగ్గురు
- ఆధార్ అప్‌డేట్‌తో వెలుగులోకి..
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామానుజం




7లో

యువతులకు మాయమాటలు చెప్పి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా సభ్యులను కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. రెండు కేసుల్లో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం రాత్రి ఆసిఫాబాద్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- యాసంగి ధాన్యం సేకరణపై కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నిర్మల్ కలెక్టర్



2

## నేరాల నియంత్రణకు 'అభయ మై ఆటో ఈజ్ సేఫ్'

- జిల్లా కేంద్రంలో ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నేరాల నియంత్రణ, ప్రయాణికుల భద్రత కోసం 'అభయ మై ఆటో ఈజ్ సేఫ్' అనే విధానాన్ని ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులకు ఆటోడ్రైవర్లు సైతం తమ వంతు సహకారం అందించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 3,700 ఆటోలను క్యూఆర్ కోడ్తో అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు.

## సింగరేణికి జాతీయ స్థాయిలో.. అరుదైన గుర్తింపు



వివరాలు 4లో

- ప్రతిష్టాత్మకమైన ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక..
- జాతీయ స్థాయిలో మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం..
- హర్షం వ్యక్తం చేసిన సిఎండి ఎన్. బలరామ్
- ఇది కార్మికుల కృషికి దక్కిన ఫలితం..
- 23న వార్డు అందుకోనున్న సీఎండీ బలరామ్

## వైభవంగా గంగనీళ్ల ఊరేగింపు



# నేరాల నియంత్రణకు 'అభయ మై ఆటో ఈజ్ సేఫ్'



- జిల్లాలో మొదటిసారిగా అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ కార్యక్రమం ప్రారంభం...
- జిల్లాలో దాదాపు 3232 ఆటోల రిజిస్ట్రేషన్ పూర్తి
- ఆటో డ్రైవర్లు, యజమానులు రూ 350/- రిజిస్ట్రేషన్, ఒక సంవత్సరం వరకు రూ 1లక్ష బీమా
- మహిళలు, యువతులు, వృద్ధులు, విద్యార్థులు సులువుగా వినియోగించే సౌలభ్యం.
- అత్యవసర సమయంలో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి తమ లోకేషన్ ను ట్రాక్ చేయవచ్చు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ప్రయాణికుల భద్రత రక్షణ ధ్యేయంగా ఆదిలాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రజల రవాణా కు అతిముఖ్యంగా ఉండే ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమాన్ని జిల్లాలో లాంచనంగా ఈరోజు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ రానున్నది విద్యా సంవత్సరం ప్రారంభం కావున యువతులు మహిళలు ప్రయాణికులు భద్రత చర్యలలో భాగంగా




జిల్లాలోని ఇప్పటివరకు 3232 ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఆటోలలో ముందు భాగంలో, వెనుక భాగములో క్యూఆర్ కోడ్, జిల్లా ప్రత్యేక నంబరు కలిగిన పోస్టర్ అతికించబడి మరియు లోపలి భాగంలో ఆటో డ్రైవర్ వివరాలు, క్యూఆర్ కోడ్ మరియు ఆదిలాబాద్ ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడే విధంగా తగు పోస్టర్లను శాశ్వతంగా అతికించడం జరుగుతుంది. దీని ద్వారా ప్రయాణికులు ఎక్కిన వెంటనే క్యూఆర్ కోడ్ కనబడుతుంది దానిని స్కాన్ చేసిన తర్వాత, ప్రయాణికులకు ఒక వెబ్ అప్లికేషన్ లోకి వెళ్తుంది అందులో మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత, వారికి మూడు భద్రత ఆప్షన్లు కనబడతాయి. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ట్రాక్ మై లొకేషన్ అనే ఆప్షన్ను ఎంచుకున్నట్లయితే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయబడి ఉన్నందున కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి మీకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకుంటారు లేనియెడల మీ ఫోన్ను ట్రాక్ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ ఆప్షన్ ఎమర్జెన్సీ కాల్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత వెంటనే డయల్ 100 నుండి మీకు ఫోన్ కాల్ వస్తుందని తెలిపారు. మూడవ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మీకు ఎలాంటి ఫిర్యాదు నైనా సమర్పించవచ్చని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా గమ్యస్థాలన చేరుతున్న ప్రయాణికులు ఆటోలకు రేటింగ్ కల్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆటోలలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ఉత్తమ రేటింగ్ కలిగిన ఆటోల డ్రైవర్లను యజమానులకు అవార్డులను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారులు కలిసి మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమ పోస్టర్ను విడుదల చేసి ప్రారంభించారు. ప్రజలు ఆటోల నందు టాక్సీ ల నందు ఎవరైనా వస్తువులను బ్యాగులను బంగారు ఆభరణాలను మరిచిపోయిన ఎడల మీకు సులువుగా లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఆటోలలో ఎలాంటి




సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన వెంటనే డయల్ హండ్రెడ్ కు సమాచారం అందించి సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు. ఈ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ లో పాల్గొన్నటువంటి ఆటో డ్రైవర్లు యజమానులకు 350 రూపాయలు చెల్లించిన తర్వాత ఒక సంవత్సరం పాటు లక్ష రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఆటోలు, టాక్సీలు దొంగతనానికి గురైనప్పుడు వెంటనే సీసీటీవీ కెమెరాల ఆధారంగా కనుక్కునే సౌలభ్యం పోలీస్ యంత్రాంగానికి ఉంటుందని తెలిపారు. నేరాల నియంత్రణకు, నేరాల అదుపునకు ప్రతి ఒక్కరూ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. చివరగా  జిల్లా ఎస్పీ స్వయంగా ఆటో వద్దకు వెళ్లి అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ పోస్టర్ను ఆటోకు అతికించి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ఎస్ఐలు ముజాహిద్, అశోక్, మహేందర్, దేవేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందజేస్తాం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**కానిస్టేబుల్ అంత్యక్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**
**బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** బాధిత కుటుంబానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని రకాల సహాయ సహకారాలు  అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ఉదయం 4 గంటలకు విధులలో ఉంటూ తుది శ్వాస విడిచిన కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మరియు ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది. కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు  1990 సం" బ్యాచ్ కు సంబంధించిన వ్యక్తి, గత మూడు సంవత్సరములుగా పక్షవాతంతో బాధపడుతూ ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నారు. ఏం నాగేశ్వరరావు స్వస్థలం బజార్హత్నూర్ మండలం జాతర్ల గ్రామం, ఈరోజు స్వగ్రామం నందు జరిగిన అంత్యక్రియలలో జిల్లా ఎస్పీ సిబ్బందితో సహా పాల్గొని పుష్పగుచ్చంతో, పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది. తదుపరి బజార్హత్నూర్



పోలీస్ స్టేషన్ ను పరిశీలించి సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిడ్డమైన చర్యలు చేపడుతూ ఉండాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. రానున్న ఎలక్షన్లు పంచాయతీ ఎలక్షన్లో కావున అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో




నిజాయితీగా వ్యవహరించినప్పుడు పోలీసు వ్యవస్థా యొక్క కీర్తి ప్రతిష్టలు పెంపొందించబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ ఏ వెంకటేశ్వరరావు, ఇచ్చోడ సీఐ బండారి రాజు, బజార్హత్నూర్ ఎస్సై సంజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**



**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా వానాకాలం 2025 కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 37 వేల 604 మంది రైతులకు సంబంధించిన 142 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 13 వేల 886 మంది రైతుల ఖాతాలలో 86 కోట్ల 42 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలని తెలిపారు.

## స్కూల్ బస్సుల తనఖీలు నిర్వహించిన ఆర్టీఏ అధికారులు

**ఉట్నూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్‌లో బుధవారం ఆర్టీఎ అధికారులు స్కూల్ బస్సులను తనఖీ చేసారు. ఎం వి ఐ. హరి ప్రసాద్ స్కూల్ బస్సులు, వాటి పేపర్లను తనిఖీ చేసారు. ఆర్టిఏ మెంబర్ దూటరాజేశ్వర్ పాల్గొన్నారు.




## గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ప్రధానమంత్రి ధర్తీ అభ జనభాగీదరి అభియాన్ కార్యక్రమం క్రింద జిల్లాలోని గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 500 మంది గల గ్రామాలను 50 శాతం గిరిజన జనాభా గల 7 మండలాలలోని 11 గ్రామాలను ఎంపిక చేసి రాబోయే 5 సంవత్సరాలకు ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19న కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ వెంకటాపూర్ గ్రామంలో, నెన్నెల మండలం జంగల్పేట్ గ్రామపంచాయతీ జంగల్ పేట గ్రామంలో, 20వ తేదీన కాసిపేట మండలం పల్లంగూడ గ్రామపంచాయతీ పల్లంగూడ గ్రామంలో, నెన్నెల మండలం కొత్తూరు గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో, జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామపంచాయతీ కొత్తపేట గ్రామంలో, 21వ తేదీన భీమారం మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ బూరుగుపల్లి గ్రామంలో, దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామపంచాయతీ లింగాపూర్ గ్రామంలో, 23న హాజీపూర్ మడలం గడ్పూర్ గ్రామ పంచాయతీ నాగారం గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో మౌళిక వసతులైన విద్య, వైద్యం, రవాణా, రోడ్ల నిర్మాణం, సంక్షే మం, ప్రభుత్వ పథకాల అమలు ముఖ్య ఉద్దేశ్యంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గిరిజన సంక్షేమశాఖ అధికా రుల సమక్షంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భవనంలో తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి, వెంకట్రావుపేట గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు, నోట్



పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధర్తి ఆభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అవగాహన సదస్సులు

**ఉట్నూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ధర్తి ఆభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సమావేశాలలో వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించే చర్యలు చేపడతారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం ఎంపిక చేయబడిన గ్రామాల్లో అన్ని రకాల వసతులను సమగ్రంగా మెరుగుపరచడం. అదిలా బాద్ మండలంలోని మల్లెబోర్గుం, బజారత్నూర్ మండ లంలోని జాతర్ల, బెల మండలంలోని సాయిద్ పూర్, భీంపూర్ మండలంలోని గుంజాల, బోత్ మండలం లోని అందరు, గాదిగూడ మండలంలోని అర్జుని, రూపా పూర్, గుడిహత్నూర్ మండలంలోని గురూజీ, ఇంద్రవెల్లి మండలంలోని డోనర్గవ్, నార్నూరు మండలంలోని ఉమ్రి నేరడిగొండ మండలంలోని బండాడి, లకంపూర్, తాంసి మండలంలోని గిరిగావ్, గ్రామాలలో క్యాంపులు నిర్వహించారు.

# రైతులకు బాసటగా రైతు భరోసా

**వానాకాలం ప్రారంభానికి ముందే రూ.112.86 కోట్ల నిధుల జమ - కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** వానాకాలం సీజన్‌కు ముందే రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం, రైతులకు బాసటగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. వానాకాలం 2025 సీజన్‌కు సంబంధించి నిర్మల్ జిల్లాలో మొత్తం రైతులు 1,86,400 గాను మంగళవారం నాటికీ ద్వారా విజయవంతంగా 1,33,135 మంది రైతులకు రూ.112.86 కోట్లు నిధులు నేరుగా రైతుల ఖాతాలో చేరినట్లు వివరించారు. రైతుల బ్యాంకు ఖాతాల వివరాలు రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేసినట్లు, మిగిలిన రైతుల ఖాతాల్లోనూ త్వరలోనే నిధులు జమ కాబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ని ఎకరాలున్నా అన్ని ఎకరాలకు తగిన పెట్టుబడి సాయం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టినట్లు వివరించారు. పెట్టుబడి భారం తగ్గించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ఈ పథకం ప్రభావవంతంగా ఉపయోగపడుతోందని చెప్పారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం



**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ఆయన బుధవారం రోజు కన్నెపల్లి మండలంలోని జనగాపూర్ గ్రామపంచాయతీలో భూభారతి రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతుల నుండి అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాల్లో కన్నెపల్లి మండల తాసిల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## బకాయిలు చెల్లించాలని
# బడికి తాళం వేసి నిరసన

**దండేపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)** తాను పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గడికొప్పుల విజయ భర్త తిరుపతి పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుత్తేదారు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గడికొప్పుల విజయ వెల్గనూరు ఉన్నత పాఠశాల మన ఊరు- మన బడి పథకంలో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్, వాటర్ సంపు, విద్యుత్ మరమ్మతు, ప్రహరీ పనులు చేపట్టారు. దీనికోసం సుమారు రూ. 28 లక్షల ఖర్చు చేశానని కేవలం రూ.5 లక్షల బిల్లు మాత్రమే వచ్చిందని, ఇంకా 23 లక్షల బిల్లులు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, చేసేదేమీ లేక పాఠశాల గేటుకు తాళం వేసి ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. ఈ సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గేటు బయట నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తహసీనుద్దీన్ అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం పాఠశాల యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు బిల్లులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని, బిల్లులు పెండింగ్‌లో ఉంచుతుందని మండిపడ్డారు. అనంతరం ఎస్ఎంసీ చైర్మన్ విజయ మాట్లాడుతూ రూ.28 లక్షల పనులు అప్పులు తీసుకొచ్చి చేశానని, వడ్డీలు కట్టలేక పోతు న్నానని వాపోయింది. అప్పు పత్రాలు చూయిస్తూ కన్నీ టి పర్యంతమైంది. జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులకు కలిసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే చావే శరణ్యమని వాపోయింది.

# పిడుగు పాటు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**నార్నూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ఇటీవల కురిసిన వర్షాల్లో వ్యవసాయ పనులు చేస్తూ పిడుగు పాటుతో మృతి చెందిన మరియు గాయపడిన గాదిగూడ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన రైతు కుటుంబాలకు 1,41,100 రూపాయలను అభిమన్యు వాట్సాప్ సమూహం సౌజన్యంతో గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయుటకు ముందుకు వచ్చిన వారికీ అభిమన్యు వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులు, సామజిక కార్యకర్త మెస్రం శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.ఆపద వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. వర్షాకాలలో రైతులు జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. మాజీ వైస్ ఎంపీపీ మార్షివనే యోగేష్, సిడం జంగు పటేల్, భీమ్రావు,దౌలత్ రావు, కొట్నాక్ దేవుశావ్, ఆత్రం నాగోరావ్ పటేల్,కోడప జాకు, మేస్రం దన్ను టీచర్,మేస్రం లింగు టీచర్,ఎఎన్ఎం శ్రీదేవి,అడా రాజు,జయవంతరావు,కుంరం విట్టల్,అర్క వసంత్ రావు, తొడసం దేవరావు,కుంరం భగవంత్ రావు పటేల్, పూసం బాధిరావు,దేవరావు సర్పంచ్ పాల్గొన్నారు.




# సింగరేణి సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు

**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న సిఎండి ఎన్.బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడిగా కొంటుండేవారు, అయితే స్పేర్ కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు, కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తునవ్యయ నియంత్రణ సాధించబడిందని తెలిపారు.



## ఆటో నుంచి జారిపడి విద్యార్థి మృతి

**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
క్షేమంగా ఇంటికి చేర్చే స్కూల్ ఆటోనే ఆ విద్యార్థిని బలి తీసుకున్న సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శుభాష్ నగర్ కి చెందిన రియాహన్ రాజా(5) స్థానిక ప్రైవేటు స్కూల్ ల్లో 1వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుండి ఇంటికి స్కూల్ ఆటోలో సుభాష్ నగర్ చేరుకున్నాడు. ఆటోకు అడ్డంగా పందులు రావడంతో ఆటో డ్రైవర్ వాటిని తప్పించే ప్రయత్నంలో వెనక కూర్చున్న విద్యార్థి ఆటో నుంచి జారిపడ్డాడు. వెనుక టైర్ కింద పడి పడిపోయాడు. ఆటో నుంచి జారిపడిన విద్యార్థిని డ్రైవర్ గమనించకపోవడంతో ఆటో వెనక టైరు కిందపడిన విద్యార్థి తలపైకి ఆటోవెనుక టైరు ఎక్కితలకు తీవ్రంగా గాయమైంది. వెంటనే బస్తీవాసులు గాయపడిన విద్యార్థిని బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి హుటాహుటిన తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు ఆసుపత్రిలో మృతి చెందాడు.

# భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వర్షాలు, వరదల వల్ల ప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె ఫ్లడ్ మాన్యువల్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల నిర్వహణ కేవలం స్పందనకే పరిమితం కాకుండా, ప్రమాద నివారణ, తీవ్రత తగ్గింపు, పునరావాసం, పునర్నిర్మాణం దశల్లో ముందస్తుగా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వర్షాకాలానికి ముందు నదులు, వాగులు, కుంటలలో నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేయాలని, పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలని, పాడైన రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని సూచించారు. రిజర్వాయర్ల గేట్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కడెం, స్వర్ణ, గడ్డెన్న ప్రాజెక్టులు, గోదావరి పరివాహక గ్రామాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలనీ సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నీటిమట్టాలను నిరంతరం గమనిస్తూ దిగువ గ్రామాలకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ చెప్పారు. అలానే మత్స్యకారులు, విద్యుత్ శాఖ, మీడియాకు సమగ్ర సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న బ్రిడ్జిలు, రహదారులను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువులను భారీ వర్షాల సమయంలో మేతకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారీగా వరద ప్రభావిత ప్రాంతాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకల్యాణి, రెవెన్యూ, విద్యుత్, ఫైర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## భూ కబ్జా కేసులో

# ఆరుగురు అరెస్ట్

### కేసులో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు...

### వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ ఫణిధర్

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
ఓ మహిళకు సంబంధించిన భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా ప్రయత్నం చేసిన 15 మందిపై కేసు నమోదు చేయగా, ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు అదిలాబాద్ రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. 1979 సంవత్సరంలో గడ్డం యాదవ రావు అనే వ్యక్తికి సంబంధించిన అనుకుంట గ్రామంలోని సర్వే నెంబర్ 7/1 లోని ఐదు ఎకరాల 10 గుంటల స్థలాన్ని కళావతి బాయి అనే మహిళ కొనుగోలు చేస్తుంది. అనంతరం కళావతి బాయి 2020 సంవత్సరంలో తన వదిన అయినా గైదాని లతా వామన్ రావుకు అమ్ముతుంది. ఈ స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయలనే దురుద్దేశంతో ఆదిలాబాద్ లోని ముగ్గురు వ్యక్తులు సాజిదోద్దీన్, అదినాథ్, పత్తి ముజ్జు అనే వారు తమ బినామీల సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి యాదవ రావు వారసుల ద్వారా అ భూమిని కొనుగోలు చేసినట్టు సేల్ అగ్రిమెంట్ దస్తా వేజులు తయారు చేశారు. బాధితురాలని బెదిరించి స్థలం నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాధితురాలు గైదాని లతా వామన్ రావు రూరల్ పోలీస్ స్టేషన్ లో తన భూమిపై అక్రమంగా పత్రాలు సృష్టించి తనను వేధిస్తున్నాడని భూమి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్రైమ్ నెంబర్ 195/25తో కేసు నమోదు చేసి విచారించడం జరుగుతుందని సీఐ తెలిపారు. కాగా బుధవారం సాజిదోద్దీన్, అదినాథ్, చింతకుంట్ల సురేష్, సోంజోకి మోహన్ లాల్, షేక్ వహీద్, సయ్యద్ యహియా అరెస్ట్ చేయగా, మిగితా పత్తి ముజ్జు, షేక్ అబిద్ షేక్ నూర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్‌ను సన్మానించిన వినోద్

**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా.వివేక్ పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ఆయన సోదరుడు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పుష్పగుచ్చం అందజేసిశాలువాతో సన్మానించిశుభాకాంక్షలను తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మినిస్టర్ ఛాంబర్లో ఆయన సన్నిహితులు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నాగరాజు గారు,చెన్నూరు నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యుల సోదరులు బెల్లంపల్లి ఎమ్మెల్యే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా విశేష సేవలు అందించి కార్మిక



వర్గానికి న్యాయం అందించడంలో సంబంధిత శాఖ మాత్యులు వివేక్ ముందుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన తండ్రి దివంగత గడ్డం వెంకటస్వామి కార్మిక నేతగా విశేష సేవలు అందించి అభిమానం సంపాదించుకోవడం జరిగిందని, తన తండ్రి ఆశయ సాధనకలో సోదరుడు సైతం విశేష సేవలు అందించి సంబంధిత శాఖకు వన్నె తెచ్చే విధంగా పాటుపడాలని ఆకాంక్షించారు.



## గడువు పెంచాలని కలెక్టర్‌కు వినతి

**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేసే ఉపకరణాల కోసం దరఖాస్తుల గడువులు ఈనెల 30 వరకు తొలగించాలని దివ్యాంగ సంఘ నాయకులు సట్టి సాయన్న బుధవారం కలెక్టర్కు వినతిపత్రం అందించారు. జిల్లాలో దివ్యాంగుల అర్హతలు గుర్తించి పారదర్శకంగా ఈ పథకాన్ని లబ్ధిదారులకు అందేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం



**కాసిపేట, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్‌వాడీ బడి బాట నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో అవసరమన్నారు. 3 సంవత్సరాల నుంచి ఐదేండ్ల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. అనంతరం పిల్లలతో హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ అంబారావు, అంగన్‌వాడీ టీచర్ లలిత, హెల్పర్ లక్ష్మి, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం వివిధ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు పట్టణంలోని బంగల్ పేట్ కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులను ఆదేశించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలోని పలు కాలనీలోని రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## డీఆర్డీవోగా బాధితుల స్వీకరణ

**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి ఇన్చార్జి జిల్లా అధికారిగా నాగవర్ధన్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. జిల్లా అధికారిగా పనిచేస్తున్న విజయలక్ష్మి సెలవుపై వెళ్లడంతో ఏపిడి విధులు నిర్వహిస్తున్న నాగవర్ధన్ కు బాధ్యతలను కలెక్టర్ అప్పగించడంతో ఆయన విధుల్లో చేరారు.

# ఘనంగా ముత్యాల పోచమ్మ వార్షికోత్సవం.. వైభవంగా గంగనీళ్ల ఊరేగింపు

**ఖానాపూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ముత్యాల పోచమ్మ ఆలయ మూడో వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు ముందుగా ఆలయంలో పూజలు చేసి వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ అర్చకులు, పోతురాజుల ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు కొనసాగాయి. పలు కాలనీలకు చెందిన మహిళలు అమ్మవారి ఆలయం నుంచి గోదావరి వరకు శోభాయాత్రగా వెళ్లి, గోదావరిలో సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారి విగ్రహాలకు పుణ్యస్నానాలు చేయించి గంగాతెప్పకు పూజలు చేశారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి బిందెల్లో నీటితో పలు వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి గోదావరి జలాలను అమ్మవారి మూల విగ్రహానికి జలాభిషేకం చేశారు. సాయంత్రం మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవాలకు



ఖానాపూర్‌తో పాటు సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయాన్ని దీపే ధూప నైవేద్యం కింద ఎంపిక చేయాలి



**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని ప్రభుత్వం దీప దీప నైవేద్యం కింద ఎంపిక చేసి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం పాలకవర్గ సభ్యులు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావును కలిసి వినతి పత్రం అందజేసారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు ప్రతినిధులు శ్రీహరి రావుకు సమస్య గురించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ డైరెక్టర్‌గా శ్రీ వన్నెపన్నె శివకుమార్ ని నియమించినందుకు ప్రత్యేకంగా విశ్వబ్రాహ్మణుల తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇద్దరికీ శాలువా మెమెంటోతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ సుద్దాల సత్యనారాయణ.. వన్నెపని శివకుమార్ కాల్వ నరసింహ స్వామి డైరెక్టర్, నాంపల్లి కిరణ్, గణేష్, సాగర్, రామతీర్థం, రామయ్య, జీవన్, వేణు, వల్లంపట్ల సత్యనారాయణ, చిలుముల రవి, వెంకటస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎలాంటి క్షుద్ర పూజలు జరగడం లేదు

**కాసిపేట, జూన్ 18 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగ లేదని, క్షుద్రపూజలపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కాసిపేట మండల కేంద్రంలో ఇళ్ల ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, ముగ్గులు వేసి మంత్రాలు చేసినట్లు పెట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు ప్రజలు ఎవరు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. ఎవరైనా రాత్రి పూట మీ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లయితే ఇలాంటివి చేస్తున్న వారు మీకు ఎవరైనా తెలిసినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని లేదా 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామల్లో పోలీస్ కళా బృందంతో అవగాహనా కల్పిస్తామన్నారు. మూఢ నమ్మకాలతో మానసిక, శారీరక, రుగ్మతలకు గురి కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు.

## మహిళల కోసం సంక్షేమ పథకాలు

**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఎన్ అపర్ణ ప్రధాన కార్యదర్శి శోభ అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు దుర్గాభవాని అధ్యక్షతన నిర్వహించారు. మహిళల కోసం తమ ప్రభుత్వం ఐదు లక్షలకు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం తక్కువ వడ్డీకి రుణాలు, 500 కి గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అందిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లాలో మహిళా మండల కమిటీలను ఏర్పాటు చేసి వారికి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు పాల్గొన్నారు.



# లైంగికదాడి కేసులో ఓ వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
అత్యాచార కేసులో ఓ వ్యక్తికి పదేళ్ల జైల్ శిక్ష తో పాటు 40 వేల రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీరు నిచ్చారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ గారు తెలిపిన వివరాల ప్రకారం కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన ఓ యువతిపై ఇంటి సమీపంలో ఉంటున్న ముండే నీకోడా నరేష్ అనే వ్యక్తి ప్రేమిస్తున్నా.. పెళ్లి చేసుకుంటా అని వెంట పడి వేధించేవాడు. తనకు ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తు న్నారని చెప్పినా పట్టించుకో కుండా వెంటపడే వాడు. ఈ క్రమంలో ఆ యువతికి వి వాహం జరిగింది. అయినా నరేష్ యువతిని పలుమార్లు వేధింపులకు గురిచేస్తూ వచ్చా డు. ఈ విషయం ఆమె భ ర్తకి తెలియడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగాయి. 2020.9.25న రాత్రి 11 గంటల సమయంలో కాలకృత్యాలకు బయటికి వెళ్లిన ఆమెపై అత్యా చారం చేశాడు. ఈ విషయంలో భర్తతో ఆమెకి విడాకులు అయ్యాయి. దీం తో బాధిత యువతి 2020.10. 16న కౌటాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో హాజరు పరచగా నేరం రుజువు కావడంతో నీకోడా నరేష్ కు పదేళ్ల జైల్ శిక్షతో పాటు 40 వేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చారు.




## భైంసా పట్టణంలో గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల..

**ముథోల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు బుధవారం స్వీకరించారు. వెంటనే ఫిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. షీ టీమ్ సిబ్బందితో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. ఇలా భైంసాలో షీ టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ గాక రావటానికి కష్టంగా ఉండటాన్ని ఎస్పీ అర్తం చేసుకుని భైంసా కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని, పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్, మల్లేష్ , ఎస్సై లు గౌస్ ఆలం,అశోక్, శంకర్, మహిళా ఎస్ఐ పెర్సిస్ షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

## మహోర్ ఆర్టీసీ బస్ సర్వీస్

**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ డిపో నుండి నుండి మహోర్ కు బస్సు సౌకర్యం కల్పించినట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. భక్తులు, ప్రజల విజ్ఞప్తి మేరకు నిర్మల్ నుండి పవిత్ర క్షేత్రాలు అయినా రేణుక మాత, దత్తత్రేయ, అనసూయ మాత దేవాలయినా మహోర్ కు ప్రతిరోజు బస్సు సర్వీసు ఉంటుందని వివరించారు. నిర్మల్ నుండి ఉదయం 06.20 కి బయలుదేరి 10.20 కు చేరుకొని అక్కడి నుండి 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 3 కు నిర్మల్ చేరుకుంటుందని, మరొక బస్సు 12.50 ని!! లకు నిర్మల్ నుండి బయలుదేరి సా!! 4.50 ని!! చేరుకొని మహోర్ నుండి సా!! 05.00 గం!! లకు బయలుదేరి రాత్రి 9 గం!! లకు నిర్మల్ చేరుకుంటుందని, ఉదయం బస్సుకు వెళ్లిన వారు సాయంత్రం బస్సుకు దర్శనాలు చేసుకొని తిరిగి రావచ్చని ఆయన తెలిపారు.



## గౌరవం, భద్రతను అందించేందుకు
# సామాజిక భద్రత పెన్షన్ పథకం

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)** సమాజంలో గౌరవం, సామాజిక భద్రత అందించడంతో పాటు రోజువారి కనీస అవసరాలను తీర్చేందుకు సామాజిక భద్రత పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేయూత ఫించన్లపై అవగాహన కార్యక్రమంలో సెర్ఫ్ సంచాలకులు గోపాల్రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, తపాలా శాఖ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వృద్ధులు, దివ్యాంగులు, ఎయిడ్స్ బాధితులు, డయాలసిస్, ఫైలేరియా రోగులు, వితంతువులు, దివ్యాంగ నేత కార్మికులు, కల్లుగీత కార్మికులను రక్షించేందుకు, కష్టతరమైన జీవితాన్ని గడుపుతున్న బీడీ కార్మికులు, బీడీ థెకదార్లు, ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. 3 ఎకరాల కంటే ఎక్కువ తడి / నీటిపారుదల పొడి, 7.5 ఎకరాల కంటే ఎక్కువ పొడి భూమి కలిగిన వారు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు ఉన్నా, వైద్యులు, కాంట్రాక్టర్లు, ప్రొఫెషనల్ – స్వయం ఉపాధి పొందుతున్న పిల్లలు ఉన్నా, పెద్ద వ్యాపార సంస్థలు కలిగిన వారు, ఇప్పటికే ప్రభుత్వ పెన్షన్లు / స్వాతంత్ర సమరయోధుల పెన్షన్లు పొందుతున్న వారు, ఆటోమొబైల్స్ యజమానులు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిర్ణీత వార్షిక ఆదాయం కన్నా అధికంగా కలిగిన వారు అర్హులు కాదని తెలిపారు. నెలవారి చేయూత పింఛన్ పంపిణీ 2 పద్ధతులలో జరుగుతుందని, తపాలా శాఖ ద్వారా ఆధార్ ఉపయోగించి బయోమెట్రిక్ ప్రామాణీకరణ, బయోమెట్రిక్ వైఫల్యాలకు పంచాయతీ కార్యదర్శి ప్రామాణీకరణ ద్వారా చెల్లింపులు జరుగుతాయని, బ్యాంకుల ద్వారా ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్, బ్యాంకు ఖాతా నంబరు ఉపయోగించి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ కొరకు అందిన దరఖాస్తులను అర్హత ప్రమాణాల పరంగా పరిశీలించి అర్హులైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనర్హుల తొలగింపులో భాగంగా వితంతువుల పునర్వివాహం, చెల్లింపు ఫిర్యాదుల పరిష్కారంపై సంబంధిత పెన్షనర్లకు సమాచారం అందించి, మరణించిన పెన్షన్ లబ్ధిదారుల జాబితాను క్రమం తప్పకుండా నవీకరించాలని, ఆధార్ కోసం కె.వై.సి. నవీకరణపై పెన్షన్ లబ్ధిదారులకు సమాచారం అందించాలని తెలిపారు. అర్హులైన పెన్షన్ లబ్ధిదారుల వివరాలను పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో భౌతిక ధృవీకరణ అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, పెన్షన్ పంపిణీలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల సమన్వయంతో తక్షణమే పరిష్కరించాలని, లబ్ధిదారులు తమ పెన్షన్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వితంతువులకు పెన్షన్ బదలాయింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. 3 నెలలుగా వరుసగా పెన్షన్ తీసుకోకపోతే శాశ్వత వలసగా పరిగణించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి సిబ్బంది శాశ్వత వలసలను ధృవీకరించి వివరాలను పోర్టల్లో నమోదు చేయాలని, మరణించిన వారి పెన్షన్ వివరాలను సేకరించి క్రమం తప్పకుండా పోర్టల్లో నవీకరించాలని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి ప్రజలు అందించే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 20 వేల రూపాయలను ఒకేసారి ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందని, దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పెన్షన్ అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

**ముథోల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం బస్టాండ్ సమీపంలో రోడ్డు ప్రమాదం సంభవించి ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం... భైంసా మండలం వాలే గాం గ్రామానికి చెందిన బోడిగాంవార్ చంద్రశేఖర్ (48) తన భార్య సుశీలతో కలిసి బాసరకు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే దేగాం బస్టాండ్లో బస్సుకై వెయిట్ చేస్తు, అక్కడి రోడ్డుపై నడుచు కుంటూ వెళుతున్న చంద్రశేఖర్ ను భైంసా నుండి నిజామాబాద్ వెళ్తున్న బస్సు ఢీకొనడంతో ప్ర మాదం సంబంధించి అక్కడిక క్కడే మృతి చెందారని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు,గ్రామస్తులు దేగం చేరుకొని మృతుడి కుటుంబానికి న్యాయం చే యాలంటూ ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన న స్థలానికి చేరుకొని వివరాలు సేక రించి బాడిని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆస్ప త్రికి తరలించారు. మృతునికి భార్య తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు.

**లారీ–బైక్ ఢీకొని మరొకరు..**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో గల బ్రిడ్జి పై లారీ, బైకు ఒకదానితో ఒకటి ఢీకొని రోడ్డు ప్రమాదం సంభవించి, ఒకరు మృతి చెందిన ఘటన బుధ వారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తానూర్ మండలం బెల్ తరోడ గ్రామంలో నివాసం ఉంటున్న సాయినాథ్ (37) రోల్డ్ గోల్డ్ ముత్యాల వ్యాపారం చేస్తూ ఉంటాడనీ, గత కొంత కాలంగా భైంసాలోని ఓ వాడలో నివాసం ఉంటూ, పని నిమిత్తం ద్విచక్ర వాహనం పై వెళ్తున్న క్రమంలో, పట్టణంలోని ఆర్టీసీ సమీపంలో గల సాత్ఫుల్ బ్రిడ్జి పై భైంసా నుండి ఓల్డ్ చెక్ పోస్ట్ రోడ్డు వైపు వెళ్తున్న లారీ ఒక దానికి ఒకటి ఢీకొనగా సాయినాథ్ అక్కడికక్కడే మృతి చెందాడనీ పేర్కొన్నారు. మృతునికి భార్య ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకుని బాడిని పోస్మార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు.




## స్థానిక సంస్థల
# ఎన్నికల్లో సత్తాచాటాలి

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సత్తాచాటాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా యూత్ అధ్యక్షుడు గుండా శ్యాం అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.తామస్, రాష్ట్ర ఇన్చార్జి ఖలీద్ అహ్మద్తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కూడా గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ను ఎదుర్కొని పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలుపు కోసం బాధ్యత తీసుకోవాలన్నారు. ఇచ్చిన హామిలు అమలు చేయడం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణన ఏయడంతో పాటు బీసీలకు 43 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ లాంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు అనీల్గౌడ్, చరణ్, సాయి, షేక్ ఖలీమ్, సలీం, జావీద్, కార్తీక్, శైలేందర్ పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో
# మహిళ ఆత్మహత్య

**లక్షెట్టిపేట, జూన్ 18 (ప్రభాత సమాచారం)** లక్షెట్టిపేట మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన బిళ్ళ దేవక్క (59) సంవత్సరాల మహిళ అనారోగ్య సమస్యలు భరించలేక బుధవారం ఇంట్లో ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతు రాలు గత 10 సంవత్సరాల నుండి బిపి, షుగర్, థైరాయిడ్ తో బాధపడుతుంది. ఆసుపత్రుల్లో చూపించుకొని మందులు వాడిన నయం కాలేదు. అవే కాకుండా గత 10నెలల క్రితం కాన్సర్ వ్యాధి రావడంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందు తుంది. ఈరోజు హైదరాబాద్ ఆసుపత్రిలో చూపించేందుకు వెళ్లాల్సి ఉండగా కూతురు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో బంధువులకు చెప్పగా వాళ్ళు వెళ్లి చూసేసరికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కూతురు దావన పెల్లి శ్రీవాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**లక్షెట్టిపేట, జూన్ 18 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్య పెంచాలని జిల్లా విద్యాధికారి యాదయ్య సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను బుధవారం ఆయన అకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. బడీడు పిల్లలు ఎవరూ బయట కనపడకుండా చూడాలని పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అందుకు గాను పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం పాఠశాలల్లో కల్పించే వసతులు, పిల్లల భవిశ్యత్పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. డీఈవో వెంట క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పీఎం జన్మన్ పథకం ద్వారా గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
పీఎం జన్మన్ పథకం ద్వారా గిరిజన గ్రామాలలో ఇళ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్యం, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతులు పై దీనికి తోడుగా డీఏ-జిగువా పథకం సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి , జీవనోపాధి అవకాశాల ద్వారా వెనుకబడిన వర్గాలను సాధికారత దిశగా నడిపించే దిశలో భాగంగా జూన్ 15 నుండి జూన్ 30 వరకు గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్న నేపథ్యం లో బుధవారం భీంపుర్ మండలం గుంజాల గ్రామంలో రైతు సదస్సులు, జన్మన్ క్యాంప్ లను పరిశీలించి గిరిజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో వంద శాతం లబ్ధిదారుల నమోదు లక్ష్యంగా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుంజాల గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాంప్ లో దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గతంలో పహాని ఉండేది దీనితో లోన్ వచ్చేది అది ధరణి వచ్చిన తర్వాత పహాని వ్యవస్థ పోయిందని, ఇప్పుడు భూ భారతి పోర్టల్ లో మళ్ళీ పహాని వ్యవస్థను తీసుకురావడం జరిగిందని క్రాఫ్ లోన్ లో తీసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. చాలామందికి ఆధార్ కార్డులు లేవు పిల్లలకు ఆధార్ ,క్యాస్ట్ ఇన్కమ్, సర్టిఫికెట్లు ఉంటే మీరు ఎక్కడికి వెళ్ళినా చదువుకోవచ్చు అక్కడ ఇవి డాక్యుమెంట్స్ అవసరం ఉంటుందన్నారు. .బాల ఆధార్ 5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ ఇక్కడే జనరేట్ చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు వారి ఫోను కు మెసేజ్ వస్తుందని, 72 గంటల తర్వాత ఆధార్ ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని ఈ విషయం అంగన్వాడీ టీచర్స్ కూడా చెప్పడం జరిగిందని వారితో సమన్వయం చేసుకోవాలని అన్నారు ఒకవేళ ఆన్లైన్లో రాకపోతే మీసేవ లో డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు జిల్లా వ్యాప్తంగా పీఎం జన్మన్ డీఏ-జిగువా పథకాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో జూన్ 15 నుండి జూన్ 30 వరకు జన్మాన్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి దరఖాస్తులు స్వీకరించి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో వంద శాతం లబ్ధిదారుల నమోదు లక్ష్యం, గిరిజనులు సామాజికంగా వెనుకబడిన వర్గాల సాధికారత దిశగా కీలక అడుగుగా, జిల్లా యంత్రాంగం ఈ నెల 30 వరకు ఆయాగ్రామల్లో దరఖాస్తులను స్వీకరించడం, జన్మన్ క్యాంప్ లో వైద్య శాఖ ద్వారా గ్రామస్తులకు టెస్ట్ లు నిర్వహించి వ్యాధుల నివారణకు ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఎం జన్మాన్ పథకం ద్వారా గిరిజన గ్రామాలలో ఇళ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్యం, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతులు నిబంధనలను అందించడంపై దృష్టి సారించింది. దీనికి తోడుగా డీఏ-జిగువా పథకం సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి జీవనోపాధి అవకాశాల ద్వారా వెనుకబడిన వర్గాలను సాధికారత దిశగా నడిపించనుందని అన్నారు ఈ క్యాంప్ లో జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయ సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు, పీసా కార్మికులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సంఘాలు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని, భూ భారతి రెవెన్యూ సదస్సులో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని, ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హులైన ప్రతిఒక్కరికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నలంద ప్రియ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా ముఠా పట్టివేత

## ఆధార్ అప్‌డేట్‌తో వెలుగులోకి
## వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామానుజం




**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
యువతులకు మాయమాటలు చెప్పి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా సభ్యులను కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. రెండు కేసుల్లో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం రాత్రి ఆసిఫాబాద్ పోలీసు స్టేషన్‌లో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆసిఫాబాద్ మండలంలోని వాడిగొంది గ్రామానికి చెందిన గిరిజన యువతి ఏడాది క్రితం అదృశ్యమైంది. ఆమె తండ్రి తన కూతురు కోసం గాలిస్తున్నాడు. సదరు యువతి గత నెలలో ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసింది. ఆ కార్డు బాధితురాలి ఇంటికి పోస్టులో వచ్చింది. కార్డుపై ఉన్న ఫోన్ నంబరుకు డయల్ చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నంబరుగా తెలియడంతో బాధితురాలి తండ్రి వారం రోజుల క్రితం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కేంద్రంలోని మరో బాధితురాలు సైతం పోలీసులను కలిసి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. ఈ రెండు కేసులలో సంబంధం ఉన్న తొమ్మిది మంది నిందితులను గుర్తించారు. ఇందులో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. మొదటి యువతిని రూ. 1,30,000లకు, రెండో యువతిని రూ. 1,10,000 లకు విక్రయించారు. కాగా రెండో యువతి అక్కడి నుంచి తప్పించుకుని వచ్చి ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఉంటున్నది. కానీ ఇప్పటివరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. మధ్యప్రదేశ్ యువతి వ్యవహారం బయటకి రావడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. తొమ్మిది మంది నిందితుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. ఇందులో ఏ1గా పరికిపండ్ల విజయలక్ష్మి, ఏ2గా సత్యంశెట్టి సుజాతా, ఏ3గా పంచపూల, ఏ4గా తాడూరి ఉష, ఏ5గా హరిదాస్(సస్పెండ్ అయిన కానిస్టేబుల్), ఏ6గా సుధాకర్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఏ7 రమేశ్‌గౌడ్, ఏ8 సురేఖ, ఏ9 జగదీష్‌లు పరారీలు ఉన్నారని వీరి కోసం ప్రత్యేక బృందం మధ్యప్రదేశ్‌కు వెళ్లినట్లు డీఎస్పీ తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితుల నుంచి రూ. 50 వేలు, ఆరు మొబైల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీరిలో హరిదాస్, సురేఖ ఇప్పటికే ఇటువంటి కేసులలో నిందితులుగా ఉన్నారని డీఎస్పీ వివరించారు. బాదిత మహిళలు ఇద్దరు ఎస్టీలు కావడంతో ఎస్సీ, ఎస్టీ కేసులతో పాటు మానవ అక్రమ రవాణా, లైంగిక నేరాల కేసు, అనైతిక నేరాల కేసును నమోదు చేసినట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో సీఐ బుద్దె రవీందర్, ఎస్సై ప్రశాంత్ పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేయూత పింఛన్‌పై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు, బిల్ కలెక్టర్‌లకు బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ దీప క్ తివారి, సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందని చెప్పారు. ప్రతి పథకంలో వారిని భాగస్వామ్యం చాలా అవసరమని అన్నారు. పేద వారికి అందిస్తున్న చేయూత పింఛన్ ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని, చనిపోయిన పింఛన్‌దారుడు స్థా నంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి మంజూరుపై పరిశీలన జరిపి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. 21 రకాల దివ్యాంగ పరీక్షలు సదరం క్యాంపులలో నిర్ధారిస్తున్నారని అన్నారు. పింఛన్ ఎంపికలో దరఖా స్తుదారుడికి ఆర్థిక పరిస్థితి పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు గిరిజన గ్రామాలలో ప్రధాన మంత్రి జుగా పథకం కింద నిర్వహిస్తున్న శిబి రాలకు పంచాయతీ కార్యదర్శులు హాజరై గిరిజనులకు ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డులు లేని వారిని గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జడ్పీసీఈవో లక్ష్మీనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద జిల్లాలోని 95.975 మంది రైతుల ఖాతాలలో రూ 109 కోట్ల 85 లక్షలను వానాకాలం పెట్టుబడి సయయం నగదును బుధవారం వరకు జమ చేసిందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1.42, 386 మంది రైతులకు రూ. 264 కోట్ల 30 లక్షల పెట్టుబడి సహా యం అందించాల్సి ఉందని పేర్కొన్నారు. బుధవారం వరకు నాలుగు ఎకరాల లోపు ఉన్న 95,975 మంది రైతులకు పెట్టుబడి సా యం అం దిందని, త్వరలోనే మిగతా వారికి అందనుందని తెలిపారు.

# తంగళ్లపల్లి భూ సమస్యను పరిష్కరిస్తాం

## బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ

**భీమిని, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తంగళ్లపల్లిలో ఏళ్ల తరబడి నెలకొని ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు అధికారులకు సమస్యను విన్నవించుకోగా వారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీవో గ్రామస్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామ శివారులోని 603 ల్లో సాగులో ఉన్నప్పటికి పట్టాలు ఇవ్వడం లేదని రైతు లు పేర్కొన్నారు. పట్టాలు లేక పోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట రుణాలు అందడం లేదన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆర్డీవో సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిం చి అర్హులైన వారందరికీ పట్టాలు అందజేస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులకు డబ్బులు ముట్టాయని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నా రు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సాదాబైనా మాల కోసం చలానాలు కట్టుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు అన్ని పత్రాలు జత చేస్తే సమస్య పరిష్కరించడం సులువు అవుతుందన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు, వాటి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ బికర్ణదాస్, డిప్యూటీ తహసీల్దార్ గోవర్ధన్, ఆర్ఐ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## సానిటరీ నాప్కిన్ ప్యాడ్స్ తయారీ
# యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
పాత మున్సిపల్ కార్యాలయం పరిధిలో కమర్షియల్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 27లో సానిటరీ నాప్కిన్ పాడ్స్ తయారీ యూనిట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డి యం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ, జిఎం డిఐసి, డి ఈ ఓ , ఆర్ ఓ టి జి బి, సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెప్మ ఆధ్వర్యంలో అన్ని శాఖల సహకారంతో మంచి కార్యక్రమాన్ని సానిటరీ తయారీ యునిట్ ను ఈ రోజు ప్రారంభించు కున్నామన్నారు. వైద్యులు ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారని, ముఖ్యంగా ఆడపిల్లలకు ఏ వయసులో అవసరమో వాటి గురించి అవగాహన కల్పించారని అన్నారుఇది చదువుకునే బుక్స్ లో పాఠ్యాంశంగా ఉంటుంది దాని గురించి మీ అందరికీ కూడా అవగాహన ఉన్నది ఇది చాలా ముఖ్యమైన అంశం కావున మహిళలకు




తెలిసి ఉండాలని వారితోపాటు పిల్లలకు తల్లిదండ్రులకు టీచర్స్ కు దీనిపై అవగాహన ఉండాలన్నారు అమ్మాయిల కు పీరియడ్స్ వచ్చే సమయంలో వారి కి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఈ విషయంపై ఇదివరకే ఆరోగ్య పాఠశాలలో కూడా మాట్లాడడం జరిగిందన్నారు ఈ అంశాన్ని ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో రక్తహీనత భారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనిట్ ద్వా రా సానిటరీ పాడ్స్ తయారు చేసి పాఠశాలలకు పంపించ్ డం జరుగుతుందని తెలిపారు దీనితోపాటు ఐరన్ ఫాలిక్ ఆసిడ్ టాబ్లెట్స్ కూడా తప్పకుండా అమ్మాయిలు వేసుకో వాలని, మధ్యాహ్నం భోజనంలో కూరగాయలు ఆకుకూ రలు పండ్లు గుడ్లు గాని ఏవైతే ఇస్తున్నారో వాటిలో కూడా ఐరన్ కలిగి ఉంటుందని, హిమోగ్లోబిన్ అమ్మాయిలలో 11 నుండి 12 వరకు తప్పనిసరిగా ఉండాలన్నారు చదువుకో వాలన్న ఆటలాడుకోవాలన్నా బ్లడ్ సర్కులేషన్ కరెక్ట్‌గా ఉండాలని, 12 కు శాతంకు పైనే ఉండాలి ఆడపిల్లల కు హిమోగ్లోబిన్ ఉన్నప్పుడు పిల్లలు ఆక్టివ్‌గా ఉంటారన్నారు.

## రుచికరమైన భోజనం
# అందించకపోతే చర్యలు

**దండేపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
దండేపల్లిలో కసూర్బా గాంధీ విద్యార్థినులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని లేని పక్షంలో సిబ్బందిపై చర్యలు తప్పవని డీఈవో యాదయ్య హెచ్చరించారు. బుధవారం దండేపల్లి కర్ణపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకసిక్మంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం తీరు, సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. విద్యాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, భోజనం సరిగా పెట్టడం లేదని ఫిర్యాదు చేయడంపై కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. విద్యాలయం బోధన సిబ్బంది సమయపాలన పాటించడంలేదని డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టిక, సిబ్బంది రిజిష్టర్లును పరిశీలించారు. వంట సామగ్రిని పరిశీలించి గడువు ముగిసిన సామగ్రి ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.




# డీడీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో పోలీసుల మాక్ఆల్

**ముథోల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
వరదల్లో చిక్కుకున్న ప్రజల ప్రాణాలు కాపాడే నిమిత్తం భైంసా గడ్డెన్న వాగు ప్రాజెక్టులో బుధవారం డివిజన్ వ్యాప్త పోలీసులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్రిల్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ పాల్గొన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను ఎలా కాపాడాలని, ఎయిర్ బోర్డు ఎలా నడపా లనే అంశాలపై డి.డి.అర్.ఎఫ్ ఆధ్వర్యంలో పోలీసులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లెట్ బిస్కెట్స్, లడ్డు తయారీ యూనిట్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని విజయ హెల్తీ ఫుడ్స్, గాంధీనగర్, వార్డ్ నెంబర్ 19 లో షుగర్, మైదా వాడని మిల్లెట్ బిస్కెట్స్ , లడ్డు తయారీ యూనిట్ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ యూనిట్ ను శ్రీమతి ఈగ విజయలక్ష్మి, వీరాంజనేయ స్వయం సహాయక సంఘం యొక్క సభ్యురాలు ఆద్వర్యం లో నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. 22 రకాల మిల్లెట్ బిస్కెట్స్ ఏ రకమైన ఆయిల్ వాడకుండా తయారు చేయడం , ఇందులో డ్రై ఫ్రూట్స్, పల్లి, నువ్వులు, సోయా గింజలు ఇతర మిల్లెట్స్ ను వాడడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైస్ స్కీం క్రింద 60 లక్షల లోన్ తీసుకొని పది లక్షల సబ్సిడీతో ఈ యూనిట్ ప్రారంభించడం జరిగిందన్నారు. మెప్మా సిబ్బంది సహకారంతో ఈ యూనిట్ ను నూతన భవనంలో మార్చి



వందమంది స్వయం సహాయక సంఘు సభ్యులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ లకు పలు అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,మెప్మా డిఎంసి, టీఎంసీ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తల
# జోలికి వస్తే సహించం
### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హెచ్చరిక

**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదేలేదని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హెచ్చరించారు. బెల్లంపల్లిలో జరిగిన భూ వివాదంలో గాయాలపాలైన పనాస గణేష్, పనాస లక్ష్మీ బాధితులను బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరమార్శించారు. ఈ సందర్భంగా గొడవకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. గడ్డం ఫ్యామిలీకి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చిన తరువాత చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గంలో అగడాలు ఎక్కువైయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ గుండాలు, మాజీ జడ్పీటీసీ రాంచందర్ అనుచరులు మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచారని వెల్లడించారు. కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేసినా కూడా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడు కూడా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తున్నదని,బీఆర్ఎస్ అది నాయకత్వం మీద ఈడీ కేసులు పెట్టించి, నోలీసులు ఇచ్చి ఇబ్బందులపాలు చేస్తుందని ఆరోపించారు. రామగుండం సీపీ ఘటనపై విచారణ జరిపించి దోషులపై చట్టపరంగా చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పల్లె భూమేష్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుభీర్ మార్కెట్ చైర్మన్ కళ్యాణ్

**కుభీర్; జూన్ 18 (ప్రభాత సమాచారం)**
కుబీర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియ మిస్తూ ఆదేశాలు వెలబడ్డాయి. బుధవారం సాయం త్రం మార్కెట్ కమిటీ చైర్మన్గా కళ్యాణ్, వైస్ చైర్మన్‌గా హైమద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి వర్గీయులకే చోటు దక్కింది.

# 30వ తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ

**ఆదిలాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
మూడు నెలల పి.డి.యస్. బియ్యం సరఫరా పై స్టేజి-1, స్టేజి-2 మండల స్థాయి గోదాం ఇంచార్జులు, డీలర్లు హమాలీలతో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ఈనెల 30 వ తేదీ వరకు కొనసాగుతుందని, జిల్లాలో మూడురోజుల్లో పంపిణీ పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను, డీలర్లను ఆదేశించారు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ణీత గడువులోగా బియ్యం పంపిణీ చేయాలనీ అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఇప్పటికే సగం పూర్తి చేయడం జరిగిందని, మండల స్థాయి గోదాముల నుంచి చౌకధరల దుకాణాలకు రావాల్సిన బియ్యన్ని 3 రోజులలో సరఫరాచేయాలని , బియ్యం సరఫరా విషయంలో లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. రాబోయే







వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూన్, జూలై , ఆగస్టు (3) నెలల బియ్యన్ని జూన్ నెలలోనే సరఫరా చేయడం జరుగుతుందని ఎలాంటి అవాంతరాలు లేకుండ త్వరగా పంపిణీ చేయాలనీ అన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల కార్డుదారులకు త్వరితగతిన పంపిణీ చేయాలనీ డీలర్లను ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో బియ్యం సకాలంలో సరఫరా చేయాలనీ అన్నారు. పాయింట్లలో తూకం కాంటాలను అందుబాటులోకి తేవాలని డీలర్లు కలెక్టర్ ను కోరగా మార్కెటింగ్ ద్వారా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు ఈ సమావేశంలో పౌరసరఫరాల మేనేజర్ సుధారాణి, సివిల్ సప్లై వజిద్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# 'హరిహర వీరమల్లు' జూలై 25న రిలీజ్..!

పవన్ కల్యాణ్ నటిస్తున్న కొత్త చిత్రం 'హరి హర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఈ చిత్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోంది. నిర్మాత ఏఎం రత్నం ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి అదిరిపోయే అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా రిలీజ్ డేట్‌తో పాటు ట్రైలర్ అప్డేట్ కూడా ఇవాళ మేకర్స్ అందిస్తారని తెలుస్తోంది. దీనికి సంబంధించిన కొన్ని పోస్టర్లు కూడా వైరల్‌గా మారాయి. దాని ప్రకారం.. ఈ మూవీని జూలై 25న రిలీజ్ చేయబోతున్నారని సమాచారం. వాస్తవంగా ఈ సినిమా జూన్ 12న రిలీజ్ కావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున ఈ సినిమాను వాయిదా వేశారు. వాస్తవ కథతో హరి హర వీరమల్లు సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించినట్లు నిర్మాతలు తెలిపారు. అవసరాన్ని బట్టే గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ జోడించినట్లు తెలిపారు. ఈ సినిమా టెక్నికల్ వర్క్ ఇరాన్‌తో పాటు ఇతర దేశాల్లో జరిగిందని తెలిపారు. ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్టు సమాచారం. ఈ సినిమా సుమారుగా నాలుగు సార్లు వాయిదా పడింది. దాంతో అభిమానుల ఆశలు, ఉత్సాహంపై నీళ్లు జల్లినట్టు అయింది. ఇప్పుడు జూలై 25న రిలీజ్ చేసే అవకాశం ఉందని నెట్టింట జోరుగా ప్రచారం నడుస్తోంది.



# 19 ఏళ్లకే ఇన్ని కళలా.. ఎవరీ కేరళ కుట్టి..!

అనంతిక సనీల్ కుమార్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పేరు తెగ వైరల్ అవుతోంది. ఇటీవలే విడుదలైన 8 వసంతాలు ట్రైలర్( 8 vasantalu trailer) తో ఈ యంగ్ బ్యూటీ ఒక్కరిగా టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. 19 ఏళ్లకే నటనతో వివిధ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అసలు ఈ అనంతిక అనంతిక సనీల్ కుమార్ ఎవరూ? అనంతిక కేరళలోని తిరువనంతపురంలో పుట్టి పెరిగింది. అనంతిక కేవలం నటి మాత్రమే కాదు, పలు కళల్లో ఆమెకు ప్రావీణ్యం ఉంది. క్లాసికల్ డ్యాన్స్, కరాటే, కళరిపయట్టు, కత్తిసాము వంటి విద్యల్లో నైపుణ్యం పొందింది. రళ సంప్రదాయ వాయిద్యమైన చెండా (డ్రమ్స్) వాయించడంలో కూడా ఆమెకు పట్టు ఉంది. ఇటీవలే '8 వసంతాలు' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తన కళరిపయట్టు, డ్యాన్స్, చెండా వాయించే ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇవి మాత్రమే కాదు అనంతిక ఓవైపు నటిగా కెరీర్ కొనసాగిస్తూనే.. మరోపక్క 'లా' కోర్సు చదువుతోంది. అనంతిక మ్యాడ్ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇందులో జెన్నీ పాత్రలో నటించి, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మూవీ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. 2015లోనే సినీ కెరీర్ మొదలు పెట్టిన అనంతిక 'మిలీ', 'రైడ్', రజనీకాంత్ 'లాల్ సలాం' వంటి తమిళ సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తెలుగులో అనంతిక లేటెస్ట్ ఫిల్మ్ '8 వసంతాలు' జూన్ 20న విడుదల కానుంది. ఇప్పటికే ఈమూవీ ట్రైలర్ విడుదలవగా.. మంచి రెస్పాన్స్ సొంతం చేసుకుంది.





# 'ఘాటీ' విడుదల వాయిదా?

'వేదం' తర్వాత అనుష్క శెట్టి, డైరెక్టర్ క్రిష్ కాంబోలో రాబోతున్న రెండవ చిత్రం 'ఘాటి'. ఈ మూవీ 11న థియేటర్లలో విడుదల కానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతున్నా.. ఎటువంటి ప్రమోషన్స్ సందడి లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. విడుదలకు మూడు వారాలే ఉన్నప్పటికీ .. చిత్రబృందం ఇంకా ప్రచార కార్యక్రమాలను మొదలు పెట్టలేదు. కనీసం సినిమా ట్రైలర్, టీజర్ అప్డేట్స్ కూడా లేకపోవడం అనుష్క అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. దీంతో సినిమా విడుదల మళ్ళీ వాయిదా పడే అవకాశం ఏమైనా ఉందా? అని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలని నిర్ణయించగా.. జులై 11కి వాయిదా వేశారు. ఇదిలా ఉంటే ఇప్పటికే విడుదలైన 'ఘాటి' గ్లిమ్స్ వీడియో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇందులో అనుష్క లుక్, స్క్రీన్ ప్రజెన్స్ ఫ్యాన్స్ కి విజువల్ ట్రీట్ అందించాయి. చాలా గ్యాప్ తర్వాత అనుష్క ఓ పవర్ ఫుల్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు అనిపించింది. 'ఘాటి' లో అనుష్క గంజాయి స్మగ్లింగ్ రాణిగా కనిపించనుంది. ఒకప్పుడు అమాయకురాలైన మహిళలను అనుకోని పరిస్థితులు, చేదు అనుభవాల ఎలా ఒక క్రూరమైన నేర ప్రపంచానికి నాయకురాలిగా మార్చాయి అనేది ఈ సినిమా కథాంశం. UV క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న ఈ చిత్రంలో అనుష్క శెట్టి లీడ్ రోల్లో నటిస్తుండగా.. విక్రమ్ ప్రభు, ఆది పినిశెట్టి, రమ్యకృష్ణ, జగపతిబాబు, చైతన్య రావు మాదడి, రాఘవ్ రుద్ర ముల్పూరు, రవీంద్ర విజయ్, దేవికా ప్రియదర్శిని, లారిస్సా బోనేసి, విటివి గణేష్, జ్వాలా కోటి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'ఘాటీ' తర్వాత అనుష్క మలయాళంలో 'కత్తనార్: ది వైల్డ్ సోర్సరర్' అనే సినిమా చేయనుంది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగం 2025లో విడుదల కానుండగా.. పార్ట్ 2 2026లో వస్తుంది.



# బుల్లితెరపై పుష్ప రాజ్ మరో రికార్డు..!

అల్లు అర్జున్- సుకుమార్ కాంబోలో విడుదలైన 'పుష్ప 2' దేశవ్యాప్తంగా రికార్డు వసూళ్లతో సంచలనం సృష్టించింది. 1800 కోట్లకు పైగా వసూళ్లతో ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ముఖ్యంగా హిందీ వెర్షన్ లో సరికొత్త రికార్డులు నెలకొల్పింది. అయితే విడుదలైన ఇన్ని నెలల తర్వాత కూడా 'పుష్ప రాజ్' హవా ఇంకా తగ్గలేదు. తాజాగా బుల్లితెర పై హిస్టరీ క్రియేట్ చేసింది ఈ చిత్రం. ఇటీవలే జీ సినిమా ఛానెల్ లో ప్రసారమైన 'పుష్ప2' హిందీ వెర్షన్ అత్యధిక వీక్షణలను పొందింది. 5.1 టీఆర్పీ రేటింగ్ నమోదు చేసింది. దాదాపు 5 కోట్ల మంది టెలివిజన్ పై ఈ చిత్రాన్ని వీక్షించారు. షారుఖ్ 'పఠాన్', యష్ 'కెజిఎఫ్ చాప్టర్ 2', రణబీర్ కపూర్ 'యానిమల్' సినిమాల వీక్షణలు సైతం అధిగమించి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. అంతేకాదు టెలివిజన్ లో ఐపీఎల్ మ్యాచ్ ల వ్యూవర్ షిప్ ని బ్రేక్ చేసింది పుష్ప2.

# బెల్లంపల్లిలో భూవివాదం కలకలం

### రాళ్లతో దాడి ఇరువర్గాలకు గాయాలు
### పోలీసులు కేసు నమోదు

**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం భూవివాదంలో తలెత్తిన ఘర్షణ కలకలం రేపింది. ఈ సంఘటనలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఇందులో నలుగురు మహిళలతో పాటు ఇద్దరికీ గాయాలయ్యాయి. తాళ్ల గురజాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆకనపల్లి శివారులో సర్వే నెంబర్ 64 లోని భూమి విషయంలో పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన పనస గణేష్, సింగతి హైమావతి కుటుంబీకుల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగింది. ఆకనపల్లి శివారులో భూమిని గణేశ్ దున్ను తున్నాడు. ఈ విషయంలో సింగతి హైమవతి కుటుంబ సభ్యులు వెళ్ళి గణేష్ ను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఇరు వర్గాలు రోడ్డు పైనే తీవ్రస్థాయిలో ఒకరినొకరు దూషించుకున్నారు. అంతటితో ఆగకుండా భౌతిక దాడులు చేసుకున్నారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఇరువురు ఒకరిపై ఒకరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు కుటుంబ సభ్యులు పైన తాళ్ల గురజాల పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు మళ్లీ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.



## వివేక్‌ను కలిసిన ఎమ్మెల్సీ

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర కార్మిక ,ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్‌ను బుధవారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్,డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. వివేక్ మంత్రిగా బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## స్పోర్ట్స్ స్కూల్ పోటీలకు ఎంపిక



**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో సంజన, అనిరుద్ అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ సుభాష్, హెచ్‌ఎం విజయ లక్ష్మి, పిడిలు విద్యాసాగర్, రాజయ్య, శారదలు అభినందించారు. 24న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని మండల విద్యాధికారి తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి



**చింతలమానేపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దిందా గ్రామంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాఫర్ పరిశీలించారు. రెవిన్యూ సదస్సులో దరఖాస్తు స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని ఈ భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ కార్యదర్శిగా బద్రి సాయి

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**





సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా బద్రి సాయి ఎన్నికవ్వగా పట్టణ కార్యదర్శిగా కాంద్రపు అజయ్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా వెంకటేష్, మురళిని నియమించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ, మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శిలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కళావేన శంకర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు చిరంజీవి, జయరాం, డొనాజీ, పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును నిలిపివేసి వెంటనే మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకటస్వామి అన్నారు. బెల్లంపల్లి సీపీఐ గంగారం విజ్ఞాన్ భవన్లో బుధవారం మంచిర్యాల జిల్లా సీపీఐ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనను సాగిస్తున్నదని విమర్శించారు. కగార్ ఆపరేషన్ పేరుతో గిరిజనులను దారుణంగా చంపి వేస్తున్నది అన్నారు. ఖనిజ సంపదకు కాపలాగా ఉన్న గిరిజనులను, వారికి అండగా ఉన్న మావోయిస్టులను మతోన్మాదం మోడీ ప్రభుత్వం ఊచకోత కోస్తున్నదని మండిపడ్డారు. కగార్ ఆపరేషన్ నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని సమాజం కోరుతుంటే కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. భారతకమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభ ఈనెల 21, 22 తేదీల్లో జరుగుతొందనీ తెలిపారు. నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో 100 సంవత్సరాలుగా ప్రజల మౌలిక, కార్మికుల హక్కులకోసం ఉద్యమిస్తున్నది అన్నారు.

## విద్యార్థుల ప్రోత్సాహక పురస్కారాలు



**మంచిర్యాల, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మంచిర్యాల పాపులర్ షూ మార్ట్ నిర్వహుకులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బుధవారం ప్రాఫిట్ షూ కంపెనీ షోరూంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంచిర్యాల ఉమెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ) నరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రాఫిట్ షూ కంపెనీ సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం మంచి పరిణామం.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులను, ప్రధాన ఉపాధ్యాయులను గుర్తించి ఆత్మీయంగా సత్కరించి ప్రో త్సాహక బహుమతులు అందించడం శుభ పరిణామం అన్నారు.

## యోగ దశాబ్ది ఉత్సవాలు

**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బెల్లంపల్లి తెలంగాణ రాష్ట్ర గురుకుల మైనారిటీ స్కూల్ అండ్ కాలేజ్‌లో కామన్ యోగ ప్రోటోకాల్ బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లంపల్లి ఆయుర్వేద డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థినులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించి నిత్య జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆ తర్వాత యోగ ఇన్స్ట్రక్టర్స్ పిల్లలకు యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేసి, వారి చేత సూక్ష్మ వ్యాయామాలు, కొన్ని ఆసనాలు, ప్రాణాయామలు, ధ్యానము చేపించారు.



## కార్మికుల పిల్లల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలి



**మందమర్రి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికుల పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు సింగరేణి యాజమాన్యం బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏరియా జీఎం జి దేవేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... కార్మికుల పిల్లలు మంచిర్యాలలోని వివిధ పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్యను అభ్యసిస్తున్నారని వారి సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. గోదావరిఖని, ఎస్టిపిపిలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పిల్లల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన యాజమాన్యం మందమర్రి ఏరియాలో ఏర్పాటు చేయక పోవడం బాధాకరమన్నారు. గత నెలలో కార్మికులు వారి కుటుంబ సభ్యులు వినతి పత్రం ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఇప్పటివరకు స్పందించలేదని ఆయన అన్నారు. పాఠశాలలు ప్రారంభమైనందున కార్మికుల పిల్లల ఉన్నత విద్యాభ్యాసాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సీబీఎస్ఈ సిలబస్ పేరిట, స్కూల్ ఫీజులతో పాటు బస్సుల ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నారని, అధిక ఆదాయపన్నుతో కార్మికులు నష్టపోతున్నారన్నారు.



## మహిళలు ఆర్థికంగా రాణించాలి

**మందమర్రి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు కోరారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకం ప్రదర్శనను బుదవారం ఆయన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రారంభించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వినూత్న వ్యాపారాలు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని, అంతే కాకుండా పలువురికి ఉపాధి కల్పించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకర్లు రుణాలను అందించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా మెప్మా స్వయం సహాయక సంఘాలు స్వయంగా తయారు చేసిన దేశీ నెయ్యి, పచ్చళ్ళు, స్వీట్స్, బుట్టలు, మగ్గం వర్క్ మెటీరియల్, గోవు పేడతో చేసినటువంటి ఉత్పత్తులు, వేస్ట్ మెటీరియల్ తో చేసినటువంటి ఉత్పత్తులు, వెదురు, వైరు బుట్టలను ప్రదర్శించి అమ్మకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మెప్మా టిఎంసి రఘురాం, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ రాజు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి ని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా, బుధవారం హైదరాబాద్ సచివాలయంలోని తన చాంబర్లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, మండల నాయకులు మాసు సంతోష్ కుమార్, దుర్గం కుమార్, బచ్చల రాములు, గజ్జ మహేందర్‌లు పాల్గొన్నారు.






# పంట రుణాలు సకాలంలో మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వ్యవసాయ, మత్స్య, గ్రామీణ, పట్టణ ఉపాధి రంగాల అభివృద్ధికి బ్యాంకులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌డీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి డిసిసీ, డీఎల్ఆర్‌సి సమావేశంలో శాసన సభ్యులు, బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పంట రుణాలను లక్ష్యంగా తీసుకొని సకాలంలో మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. పంట భీమా అమలుపై సానుకూల దృష్టితో ముందుకు సాగాలని చెప్పారు. పీఎం విశ్వకర్మ, పీఎం ఈజీపి, డెయిరీ యూనిట్లు, మత్స్యకారుల రుణాలు, ఎస్‌హెచ్‌జీ మహిళల వ్యక్తిగత, సంఘాల రుణాలు, ముద్ర, రాజీవ్ యువ కిరణల వంటి పథకాల అమలులో బ్యాంకులు సానుకూలంగా వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో మెప్మా ద్వారా, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలుగా కిరాణ దుకాణాలు, బ్యూటీ పార్లర్, పెయింటింగ్ వంటి రంగాల కోసం అవసరమైన రుణాలను సులభంగా మంజూరు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటిన్ వంటి పథకాల్లో బ్యాంకులు భాగస్వామ్యం కావాలన్నారు. పంట రుణాల వడ్డీలు చెల్లించి రైతులు రినివల్ చేయుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్, శాసన సభ్యులు కలిసి వార్షిక ఋణ ప్రణాళిక 2025-26ను విడుదల చేశారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి రూ.4,70,674.3 లక్షలు , విద్య, గృహ, ఆరోగ్య రంగాలకు రూ.1,13,257.99 లక్షలు రుణంగా పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని కలెక్టర్ తెలిపారు. పశుపోషణ, కోల్డ్ స్టోరేజీ, పంటల నిల్వ వంటి వ్యవసాయ ఆధారిత రంగాలకు, మహిళా సంఘాలకు ప్రత్యేక రుణ ప్రోత్సాహకాలు, ఎంఎస్ఎంఈలకు నిధుల సమకూర్పుతో పాటు స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వనున్నట్లు వివరించారు. డిజిటల్ లావాదేవీల పెంపు కోసం ఆటోమెషన్ వంటి చర్యలకు బ్యాంకులు సహకరించాలన్నారు. ఎస్ఎల్బీసీ, డిఎల్బీసీ, బిఎల్బీసీ స్థాయిల్లో సమీక్షలు జరిపి బ్యాంకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం బ్యాంకుల వారీగా లక్ష్యం, పురోగతి తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మల్, ముధోల్, ఖానాపూర్ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎల్‌డీఎం రాంగోపాల్, బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది







**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం - ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
పేదోడి సొంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధి పరిచేందుకు కోట్ల రూపాయలను మంజూరు చేసి, ప్రతి వార్డులో నీటి సదుపాయం, రోడ్డు, డ్రైనేజీలను నిర్మించామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారని అన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు.బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి పేదవాడికి అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని శాంతినగర్, ఫకీర్ గుట్ట కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సొంతింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయి 500 వందలకే గ్యాస్,10 లక్షల ప్రమాద భీమా, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకం కింద లోన్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ప్రజలెవరూ ఆసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లపాటు ఏం చేసిందో బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని పిలుపు నిచ్చారు.ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలలు పాల్గొన్నారు.



# జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

**గంజాయి సాగు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాల రద్దు**
**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**
**గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా: ఎస్పీ**

**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై పోలీస్, రెవెన్యూ, సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్య, రవాణా, గిరిజన సంక్షేమ, పం చాయితీ రాజ్, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్ర మ రవాణా, విక్రయం, వినియోగాలు జరగకుండా అధికారులు సమన్వయంతో వ్యవ హరించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, ఎవరైనా గంజాయి సాగు చేసినట్లయితే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా లభించే పథకాల లబ్ధిని రద్దు చేయాలని తెలిపారు. 26వ తేదీన అంతర్జా తీయ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యా ర్థులు, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్పీ కాంతి లాల్ సుభాష్ పాటిల్ మాట్లాడుతూ.. వచ్చే 2 నెలలలో పోలీస్ కళాజాత బృందం వారిచే జిల్లాలలో ప్రతి సోమవారం, గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.